నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
02 సోమవారం సెప్టెంబర్ 2024 పేజీలు 08

## తుఫాను నేపథ్యంలో రెవెన్యూ డివిజన్ల వారీగా కంట్రోల్ రూమ్ నెంబర్లు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప, కలెక్టరేట్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా తుఫాను కారణంగా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు తుఫాను ప్రభావం జిల్లాకు కూడా వుండే అవకాశాలున్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని.. భారీవర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344, ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 – 295990, ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762, ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 9989843246, ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 99490 44735, నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్నిలోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇసుక బ్యాగ్స్‌ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు, రైతులు వారికి సంబంధించిన పంటలు, ధన్యము, పశు సంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు 2 వ సౌత్ జోన్ "టార్గెట్ బాల్" ఛాంపియన్షిప్ 2024-25 మెన్ అండ్ ఉమెన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావా లన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని ఈ పోటీలలో ఓడినవారు నిరుత్సాహం చెందకుండా 2లో

## ప్రత్యేక పోర్టల్ ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులు

### ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్,మేజర్‌న్యూస్: సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు సులభతరం చేయటానికి ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌ను గణేష్ ఉత్సవ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు సులభంగా పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ద్వారా పొందవచ్చు అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు 7995095800 మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని మెసేజ్ పంపితే నిరభ్యంతర పత్రం (ఎన్.ఓ.సి) కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల మొబైల్ ఫోన్ కు వస్తుందన్నారు. ఆ తరువాత ఉత్సవ కమిటీలు గణేష్ ఉత్సవ్. నెట్ అనే వెబ్ సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధి లోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహా ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయం లో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు వెళ్తుందని 2లో

## గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గర్ల్స్ బాత్రూంలో హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజుపేర్కొన్నారు.విలేకరులతో వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీ గర్ల్స్ వాష్ రూమ్ లో హిడెన్ కెమెరాలు ఉన్నాయని వారం రోజుల క్రితం హాస్టల్ విద్యార్థులు యాజమాన్యానికి చెప్పినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకుండా విచారణ జరపడానికి నెల సమయం కావాలంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం సిగ్గుచేటని ఇందులో సీనియర్ విద్యార్థుల ప్రమేయం ఉందా లేదా యాజమాన్యం ప్రమేయం ఉందా అనేది పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వం వెంటనే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘోర సంఘటనలో మళ్లీ జరగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాజు కుమార్ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు మేలు

### భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దాం

### పులివెందుల అర్బన్ సీఐ



పులివెందుల మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో మేలు చేస్తాయి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించే మట్టి ప్రతిమలే ప్రతిష్ఠించి పూజించాలని పులివెందుల అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్లాస్టిక్, రసాయన వినియోగాన్ని తగ్గించాల్సిని ఆవశ్యకత ఏర్పడింది. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మట్టి గణపతులను పూజించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు.

## మిగతా హామీల మాటేమిటి?

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: సామాజిక పెన్షన్ల పంపిణీ సరే.. మేనిఫెస్టోలో పేర్కొన్న మిగతా హామీల మాటేమిటి? అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 3 నెలలేనప్పటికీ అమలు కాలేదన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఇప్పటికీ అమలు కాలేదన్నారు. అలాగే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహాశక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలు అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలి

### ఏపీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : ఏపిటిఎఫ్ 257 రీజియన్ పోరుమామిళ్ల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నందు సిపిఎస్‌ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చెయ్యాలని స్టేట్ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఓపిఎస్ తప్ప వేరే ప్రత్యామ్నాయాన్ని ఒప్పుకోకూడదు అని జిల్లా కార్యదర్శి రామభూపాలరెడ్డి తెలియజేసారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎస్.ఏ. సత్తారు కోరడమైనది.తన జీవిత పర్యంతం, ప్రభుత్వ పరిధిలోనే సేవలందించిన ఉద్యోగ, ఉపాధ్యాయులు జీవిత చరమాంకంలో ఆందోళన చెందకుండా జీవించాలంటే, పాత పెన్సన్ విధానం మాత్రమే తోడ్పాటు అందిస్తుందని, అలా కాకుండా గ్యారంటీ లేని పెన్సన్ స్కీమ్ లైన సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ లాంటివి ప్రత్యామ్నాయంగా సామాజిక పెన్షన్ కంటే తక్కువుగా ఉండే పెన్షన్‌తో గౌరవ ప్రదంగా జీవించలేము కనుక రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగు వేయాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, బాలిరెడ్డి, ఆదిశేషారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సుబ్బయ్య, ప్రసాద్,అన్వేర్ భాషా, కృష్ణారెడ్డి,శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

### కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప, మేజర్‌న్యూస్: భారీ వర్షాల కారణంగా సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయన మాట్లాడుతూ భారీ వర్షాలు రావచ్చుననే వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు, ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించామన్నారు. ఈ ఉత్తర్వులను సంభందిత యాజమాన్యాలన్ని విధిగా పాటించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ ఆదేశించారు.

## సెప్టెంబర్ 3న మైదుకూరులో జాబ్‌మేళ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మైదుకూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, సీడప్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 03వ తేదీన జాబ్ మేళా నిర్వహించబడుచున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డా॥. పి. నారాయణ రెడ్డి, స్కిల్ హబ్ ఇన్‌చార్జీ యం. రాధారామ్ తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు ఎ ఐ ల్ డిస్కోన్, ముత్తూట్ ఫైనాన్స్, నవత ట్రాన్స్పోర్ట్, అభి గ్రీన్ టెక్నాలజీస్ , అమరరాజ గ్రూప్ వంటి ప్రముఖ 5 కంపెనీలు విచ్చేస్తున్నాయన్నారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ,పీజీ , డిప్లమా, బిటెక్. మరియు అనుభవం వున్న డ్రైవర్స్, క్లీనర్లు పాల్గొనవచ్చును.ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లు, బయోడేటా, ఆధార్, పాస్పోర్ట్ సైజు ఫోటోతో హాజరుకావలెను. ఇంటర్వ్యూ ప్రాతిపదికన ఎంపిక చేయబడును. ఆకర్షణీయమైన వేతనము కలదు. మైదుకూరు, బద్వేల్ మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి, స్కిల్ హబ్ ఇంచార్జీ యం. రాధారామ్ తెలియజేశారు. మరిన్ని వివరాలకు (9398348760, 9701801902)ను సంప్రదించవలెను.

## ప్రత్యేక పోర్టల్ ద్వారా గణేష్ ఉత్సవాలకు అనుమతులు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.. ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంలా ఏర్పడి మండపం ఏర్పాటు చేయు ప్రదేశమును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటె క్యూ ఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారని అనుమతికి అవసరమైన రుసుము వివరాలు తెలియచేస్తారన్నారు.నిర్వాహకులు వారికీ దగ్గరలో ఉన్న మీ సేవా కేంద్రం లో తగిన రుసుము చెల్లించి రశీదును వెబ్ సైట్ లో అప్లోడ్ చేసిన తర్వాత ఎస్.హెచ్.ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారన్నారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మంటపం లో ఉంచాలి. పోలీస్ వారు సందర్శన సమయంలో క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు.ఈ సదుపాయాన్ని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## కడపలో కమిషనర్ వైఓ నందన్ మార్నింగ్ విజిట్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప నగరంలో ఆదివారం కమిషనర్ వై ఓ నందన్ ఉదయం విజిట్లో భాగంగా గత రెండు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షం కారణము వలన కడప నగరం నందు లోతట్టు ప్రాంతాల వద్ద నిలిచిన వంటి నీరు నిలువ ఉన్న ప్రాంతాలను డ్రోన్ ద్వారా ఆ యొక్క పట్టికను చేయిస్తూ ఆ యొక్క ప్రాంతం నందు నీరు నిలువ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వార్ డిపార్ట్మెంట్ వారికి మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నీరు నిలువ ఉండడంతో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వారితో ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభం పరిశీలించారు. కడప నగర్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా శానిటేషన్ విభాగ అధికారులకు మరియు ఇంజనీర్ విభాగ అధికారులకు ఆదేశించారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి నగరం నందు ఎక్కడైనను నీరు నిలువ ఉండిన తక్షణమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ మరియు ఇంజనీరు విభాగా అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ వైఓ నందన్ గారు, రీజనల్ మేనేజర్ ఆర్టీసీ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

(మొదటి పేజీ తరువాయి)



రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు క్రీడలలో గెలుపు ఓటమి సమానమే అయినప్పటికీ స్నేహపూరిత వాతావరణంలో క్రీడాకారులు ముందుకు వెళ్లాలన్నారు. విద్య మనకు ఎలా జ్ఞానాన్ని ఇచ్చి మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణతగల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్య, ఉద్యోగాలలో మొదటి ప్రధానిత ఇస్తుందన్నారు. రాయచోటి పట్టణంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న టార్గెట్ బాల్ క్రీడా పోటీలలో తమిళనాడు, పాండిచ్చేరి, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరై స్నేహపూరిత వాతావరణంలో ఈ క్రీడలు విజయవంతంగా జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం మంత్రిని వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరు రాష్ట్రాల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ వర్ధంతి కార్యకర్తలు జరపాలి

## రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి. అమర్నాథరెడ్డి

ఒంటిమిట్ట మేజర్ న్యూస్ సెప్టెంబర్ 2 వ తేదీ సోమవారం దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రాజంపేట నియోజక వర్గానికి చెందిన సిద్ధవటం, నందలూరు, ఒంటిమిట్ట, వీరబల్లి, సుండుపల్లె మండలాల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా నిర్వహించాలని నియోజకవర్గ శాసన సభ్యులు ఆకేపాటి .అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం నియోజకవర్ వర్గ ప్రజలతో మాట్లాడుతూ వైయస్ .రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజల కోసమే పాటు పడ్డాడని కావున ఆ మహానేతను స్మరించుకుంటూ గ్రామాల్లో ఏర్పాటు చేసి ఉన్న వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించాలని నియోజకవర్గ ప్రజలను కోరడం జరిగింది.

# సుంకర శ్రీనివాస్‌ని కలిసిన "గేట్ "బాబ్జి



గాలివీడు మేజర్ న్యూస్ :ఉమ్మడి కడప జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్‌ను కడప జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు జనసేన పార్టీ రాయచోటి నియోజకవర్గ నాయ కులు గేట్ బాబ్జి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా బాబ్జి ఆయనతో రాయచోటి నియో జకవర్గ ప్రస్తుత రాజకీయ పరిణా మాల గురించి వివరించారు. భవి ష్యత్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం దుస్సాలువతో సత్కరించారు..


# సచివాలయ ఉద్యోగులపై సస్పెండ్ ప్రతిపాదనలు దురదృష్టకరం

## ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గుడి నాగరాజు ఆవేదన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఉదయం 8 గంటలలోపు పెన్షన్ పంపిణీ ప్రారంభించలేదనే కారణం చేత సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేయించాలని ప్రతిపాదనలు పంపడం దారుణమని గ్రామ,వార్డ్ సచివా లయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మదనపల్లె పట్టణంలో మాట్లాడుతూ గుంటూరు జిల్లా, కొల్లిపారా మండలంలో పనిచేసే సచివాల యం సిబ్బందికి పెన్షన్ పంపిణీ ఉదయం 8 గంటలకు స్టార్ట్ చేయలేదని 36 మంది సచివాలయం ఉద్యోగులను సస్పెండ్ చేయాలని గుంటూరు కలెక్టరుకి ప్రతిపా దనలు పంపంచడం బాధాకరమన్నారు.సచివాలయం ఉద్యోగుల ఉదయం 5 గంటలకు పల్లెలకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలనడం చాలా ఇబ్బందికరమైన విషయమన్నారు.పెన్షన్ డబ్బులు తీసుకొని ఆ సమయంలో మహిళా సిబ్బంది ఒక్కరు వెళ్లడం సమస్య ఉందని, ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు.మొదటి రోజే 95 శాతం పెన్షన్ పంపిణీ చేస్తున్న అధికారులు సచివాలయం సిబ్బందిని వేధించడం సమంజసం కాద న్నారు. గుంటూరు జిల్లా కలెక్టరుకి పంపిన సస్పెండ్ ప్రతిపాదనలు వెంటనే రద్దు చేయాలని, లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఉత్తమ సేవలతోనే సమాజంలో ఉపాధ్యాయులకు గుర్తింపు




రాయచోటి, మేజర్ న్యూస్: ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమా జంలో గుర్తింపు లభిస్తుందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. రాయచోటి మండలం గరుగు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులు రమణయ్య పదవి విర మణ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగప్రభ ఆధ్వర్యంలో సన్మాన సభను రాయచోటి పట్టణంలోని ప్రీతం రెసిడెన్సి నందు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ విద్యాపరంగా, సామాజికపరంగా ఉత్తమ సేవలు అందిం చినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుంద న్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నైతిక విలువలు , సామాజిక స్పృహ,శాస్త్రీయత గురించి నేర్పించాలన్నారు. ప్రస్తుతం పదవి విరమణ చెందిన రమణయ్య తమ బాధ్యతను ఏమాత్రం విస్మరించ కుండా, ఏ పాఠశాలలో పనిచేస్తున్నా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో విశేష కృషి చేయడంలో, పలు సామాజిక కార్యక్రమా లలో పాల్గొనడంలో ముందంజలో ఉండడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు రమణయ్యను పూలమాలల తోనూ, దుశ్శాలువల తోనూ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, గరుగుపల్లి సర్పంచ్ వాసు, ఏపీటీఎఫ్ నాయకులు హరిబాబు, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఓబన్న, గాలివీడు ఎంఈఓ2 శ్రీనివాసులు, రోటరీ క్లబ్ సభ్యులు కృష్ణదేవ రాయలు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాలూరి వెంకట రమణయ్యకు పదవి విరమణ వీడ్కోలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి ప్రధానోపా ధ్యాయుడు తాలూరి వెంకట రమ ణయ్యకు ఓబులవారిపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం నియోజక వర్గం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు ఉపాధ్యాయ సంఘాలు బంధు వులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్య క్రమానికి ఓబులవారిపల్లి మాజీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పున్నాటి వాసుదేవ రెడ్డి డిడిఓ రంగయ్య ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి ఆదినారా యణ రెడ్డి ఎక్స్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్సీ పూనం సుబ్బారెడ్డి సుబ్బరాయుడు బాల గంగి ఒడ్డి ఎంఈఓ రెడ్డయ్య ఎంఈఓ రవీంద్రనాయుడు రెడ్డన్న ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ టి యువ సంఘ నాయకులు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ 21 సంవత్సరాలకే ఉపా ధ్యాయుడు విధులను చేపట్టి విద్యారంగంలో 41 సంవత్సరాల సుదీర్ఘ సేవ అందించారన్నారు. కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లా డుతూ పాఠశాల అభివృద్ధికి పట్టుబట్టి పలుభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో పట్టు వీడని విక్రమార్కుల్లా శ్రమించి పాఠశాల అభివృద్ధికి దోహదపడ్డారన్నారు కార్యక్రమంలో వెంకటరమణయ్య సతీమణి కుటుంబ సభ్యులు పార్వతమ్మ వేణుగోపాల్ సుష్మ శ్రీకాంత్ జ్యోతి రాఘవేంద్ర ఉపాధ్యాయుడు ఉదయ్ కవు లూరు వెంకట్ రమణయ్య విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# వత్తలూరు అటవీ ప్రాంతంలో వ్యక్తిపై ఎలుగుబంటి దాడి



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం కొత్తలూరు అడవి ప్రాం తంలో ఆదివారం ఎలుగుబంటి వ్యక్తిపై దాడి చేయ దంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవు తున్నారు. పుల్లారెడ్డిపల్లికి చెందిన ఈశ్వరయ్య ఎలుగు బంటి దాడిలో తీవ్రంగా గాయపడి నట్లు సమాచారం. తీవ్ర గాయాలు కావడం తో రాజంపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తర లింపు. అటవీ శాఖ అధికారుల అనుమతి లేకుండా ధ్వజస్తంభం కోసం అడవిలోకి వెళ్లి న గ్రామస్తులపై ఎలుగుబంటి పిల్లలు ఉండ దంతో దాడి చేయడంతో తీవ్రగాయాల పాలై న ఈశ్వరయ్యను ఆసుపత్రికి తరలించారు.

# పారిశుద్ధ్య పనులను చేపట్టిన పంచాయతీ సెక్రెటరీ భారతి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం పంచాయతీ నందు సర్పంచ్ నూకారపు జయపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో చేపట్టిన పారిశుద్ధ్య పనుల లో భాగంగా ఆదివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగి నది ఓబులవారిపల్లి మెయిన్ విలేజ్ నందు డ్రైనేజీ పూడికతీత మరియు పూడిక తీసిన తర్వాత బ్లీచింగ్ చల్ల డం, చెత్త కుప్పలను కూడా తొల గించి బ్లీచింగ్ చెల్లించడం రైల్వే గేట్ నుండి అవతల రోడ్డుకు ఇరు వైపులా ఉన్న చెత్త చెదారములను తొలగించి చెత్త కుప్పలను తొల గించి అక్కడ పెట్టిన షాపుల వారికి మిగిలిపోయిన వేస్టేజ్‌ని కాలువలో వేయ కుండా దూరంగా పడేయాలని పంచాయతీ సెక్రెటరీ భారతి నోటీసులు అందజేశారు ఈ సందర్భంగా పంచా యతీ సెక్రెటరీ భారతీయ మాట్లాడుతూ పంచాయతీలో సర్పంచ్ జైపాల్ రెడ్డి సహకారంతో శుక్రవారం నుండి వరుసుగా మూడు రోజులుగా పరిశుద్ధ పనులు చేపడు తున్నా మని పారిశు ద్ధ్య పనులకు ప్రాధాన్యతనిచ్చి ఆదివారం అయినప్పటికీ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత గ్రామస్తులందరూ పైన ఉందని గ్రామ వీధులలో నివాసాల మధ్య చెత్త కుప్పలు వేయడం వల్ల దోమల పెరిగి గ్రామ స్తులు అనారోగ్యం పాలవుతారని గ్రామస్తులకు సూచించారు ఈ కార్యక్రమం లో పారిశుద్ధ్య కార్మికులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# మిట్స్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

## - కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లింగువా స్కిల్ సర్టిఫికేట్స్ కైవసం



కురబలకోట,మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదన పల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నిర్వ హించిన లింగువా స్కిల్ సర్టి ఫికేషన్‌ను అందుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ ఫలితాలు భాషా సామర్థ్యాన్ని వివరించే అంతర్జా తీయ ప్రమాణమైన కామన్ యూరోపియన్ ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ రిఫరెన్స్ (సీఈఎఫ్ఆర్)తో సమలేఖనం చేయబడ్డాయని, ఈఈఈ చివరి సంవత్సరం చదువుతున్న ఉదయశంకర్ రెడ్డి, గంగిరెడ్డి, చివరి సంవత్సరం ఈ.సి.ఈ చదువుతున్న ముడిశెట్టి శివాని, అడపాల సత్యప్రియ, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడవ సంవత్సరం చదువుతున్న కార్తీక్ సాయి,జెక్కులేటి కృష్ణ సాయి తబ్బుల మహేష్, సైబర్ సెక్యూరిటీ మూడవ సంవత్సరం చదువుతున్న ఓంకార్ గద్దంలు సర్టిఫికెట్స్ అందుకున్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులందరూ తమ పరీక్షలను బి2 లెవెల్‌తో ఉత్తీర్ణులు అయినట్లు ఆయన అన్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్ష లో ఉత్తీర్ణులు అయిన ఈ విద్యార్థులను కరెస్పాం డంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, విభాగాధిపతి డాక్టర్ అథర్ సమీనా ఖాన్ అభినందనలు తెలియజేశారు.

# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## బచ్చల లక్ష్మీ నరసింహ రెడ్డి



పెనగలూరు, మేజర్ న్యూస్ శ్రీశ్రీశ్రీ కార్య సిద్ది వినాయక స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉంటూ అందరి ఆనందం కోసం స్వామి వార ఎల్లప్పుడూ అండగా ఉండా లని బచ్చల లక్ష్మీనరసింహారెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఇండ్లూరు కొత్తపల్లి గ్రామంలో ఆగస్టు 9న నూతనంగా వెలిసిన శ్రీ శ్రీ శ్రీ కార్య సిద్ది వినాయక స్వామి ప్రతిష్ట తదనంతరం మండల పూజలో తన ఉభయం సంద ర్భంగా ఆదివారం ఉదయం బచ్చల లక్ష్మీనరసింహారెడ్డి వారి కుటుంబ సభ్యు లు రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

**కె.విజయ భాస్కర్ రెడ్డి**

**చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యి 30 ఏండ్లు పూర్తి అవడంతో కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు**



చెన్నూరు మేజర్‌న్యూస్: భవిష్యత్తు తరాలపై విజన్ ఉన్న ఏకైక నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మాత్రమేనని టిడిపి మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి అన్నారు.టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజును పురస్కరించుకుని మండల కన్వీనర్ విజయభాస్కర్ రెడ్డి సమక్షంలో టిడిపి నేత పాలగిరి పెద్ద సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో చెన్నూరు టీడీపీ కార్యాలయంలో మండలంలోని టీడీపీ నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995 సెప్టెంబర్ 1న మొదటిసారిగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన రోజు నుంచి కూడా రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధిని రెండు కళ్ళగా భావించి రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని తెలిపారు.తన లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేసి దాన్ని సాధించడంలో అవసరమైన చాణక్యాన్ని ప్రదర్శించగలిగే అపర మేధావి, తన మేధాసంపత్తితో హైదరాబాద్ లాంటి చిన్న నగరాన్ని మహా నగరంగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర అంతా ఇంతా కాదన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి తీసుకెళ్లడానికి అహర్నిశలు నిద్రాహారాలు మాని పనిచేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.ఈ కార్యక్రమం మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో పద్ధతిలో గణేష్ ఉత్సవాలకు అనుమతులు

**సీఐ రోషన్**




కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం సర్కిల్ పరిధిలో జరుగుతున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించిన అను మతులను సింగిల్ విండో పద్ధతిలో ఇవ్వబడునని సీఐ రోషన్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యా లయంలో ఆయన ఎస్ఐ ప్రతాప్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపురం ,వల్లూరు పోలీస్ స్టేషన్ పరిధి లో గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్న వారికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాలకు అను మతులను ఇవ్వబడును తెలిపారు గతంలో మాదిరి కాకుండా ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు ఇస్తున్నామన్నారు గణేష్ ఉత్సవాల ఏర్పాట్లకు గతంలో అను మతులు ఒక్కొక్క డిపార్ట్మెంట్ ఒక సారి ఇచ్చేదని ఇప్పుడు అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాట్సప్ గ్రూప్ ద్వారా అనుమతులు సులభతరం చేసిందినారు గణేష్ ఉత్సవ కమిటీలు 7995095800 ఈ నెంబర్‌కు వాట్సాప్లో హా అని మెసేజ్ పంపితే ఎన్. ఓ.సి కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం మీ వాట్సాప్ కు వస్తుం దనారు. కమిటీలు గణేష్ ఉత్సవాలు. నెట్ అనే వెబ్ సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటుకు సంబంధిత వివరాలు పొందుపరచాలనారు. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ వెళుందని ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యం లో అగ్నిమాపక శాఖ మరియు విద్యుత్ శాఖ,సంబంధిత శాఖ అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తారన్నారు సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారనారు. మీ సేవాలో రుసుము చెల్లించి రశీదును వెబ్ సైట్ లో అప్లోడ్ చేస్తే ఎస్.హెచ్.ఓ నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారనారు. అందరు కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరపాలని తెలిపారు ఉత్సవాలు జరిగే సమయంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి



వేముల మేజర్ న్యూస్ : వేముల మండలం లోని స్థానిక వేల్పుల సమీపం లోని కడప – పులివెందుల ప్రధాన రహదారి మధ్య భూమయ్యగారిపల్లి క్రాస్ వద్ద శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.అయితే స్థానికుల సమాచారంతో ఘటనా స్థలాన్ని చేరుకున్న వేముల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన సమాచారం మేరకు మృతిచెందిన యువకుడు షేక్ రఫీ(33) అని అతను వేల్పుల గ్రామం కి చెందిన వాడు అని అన్నారు. అతను శనివారం రాత్రి వేల్పుల గ్రామం నుంచి భూమయ్యగారిపల్లి క్రాస్ వరకు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని షేక్ రఫీ మృతి చెందడం జరిగిందన్నారు.అనంతరం మృతుడు అన్న బాబావల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఉచిత వైద్య శిబిర్యానికి స్పందన



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: నగరంలో శ్రీరాములపేట మండల ప్రాథమిక పాఠశాల నందు యర్రగుంట్ల విలేకర్ల సంఘం, మల్లు పౌండేషన్, మన ఊరు కోసం టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించడమే కాకుండా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వరాల్లోకి వెలితే ఆదివారం ఆదివారం గుండెకు సంబంధించిన హెూలిస్టిక్ హస్పిటల్ కడప బ్రాంచ్నుండి గుండెకు సంబంధించిన డాక్టర్ నవీద్ అహ్మద్, ప్రొద్దుటూరు హెూలిస్టిక్ హాస్పిటల్ బ్రాంచ్ నుండి డాక్టర్ త్రిశూల్ రెడ్డి జనరల్ సర్జన్, స్త్రీ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ భావన, లతా పాలీ నర్సింగ్ హెూమ్ కంటి పరీక్షల అసిస్టెంట్ సురేష్ ఆధ్వర్యంలో 240 మందికి శిబిరంలో పరీక్షలు నిర్వహించగా 104 మందికి జనరల్ సర్జన్ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు పరీక్షలు నిర్వహించి సంబంధించిన మందులను ఉచితంగా అందజేశారు. గుండెకు సంబంధించి 70 మందికి ఉచితంగా ఈసీజీ, 2డిఎకో పరీక్షలు నిర్వహించారు. 70 మందిని కంది పరీక్షలు పరిశీలించిన వారికి సూచన సలహాలు ఇస్తూ 20 మందికి ఆపరేషన్లు అవసరమవుతాయని, ఆసుపత్రి నందు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచితంగా ఆపరేషన్ జరుగుతుందని వారికి తెలుపుతూ 12 మందికి పైగా కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కృష్ణయ్య మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మల్లు గోపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు సదాశివరెడ్డి, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, మల్లు ఫౌండేషన్, మన ఊరు కోసం టీం సభ్యులు పర్యవేక్షించారు.

# నేడు వేములలో వైఎస్ఆర్ 15వ వర్ధంతి కార్యక్రమం

వేముల మేజర్ న్యూస్: మహా నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా వేముల మండలం లోని స్థానిక వేముల లో కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి గోపాల్ షాప్ వద్ద వైఎస్ఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి అక్కడ వర్ధంతి కార్యక్రమం చేస్తున్నట్లు వేముల మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నాగెళ్ళ సాంబశివారెడ్డి,వేముల జెట్పిటిసి కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆదివారం సాయంకాలం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ 15 వ వర్ధంతి సందర్భంగా వర్ధంతి కార్యక్రమం లో వేముల మండలం లోని సర్పంచ్ లు ,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు ,మాజీ ఎంపీటీసీలు,,ఎంపీపీ లు,మాజీ ఎంపీపీ లు , జెట్పిటీసీలు,మాజీ జెట్పిటీసీలు,డైరెక్టర్లు,మాజీ డైరెక్టర్లు వివిధ హెూదాల్లోనీ మాజీ డైరెక్టర్లు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం



పులివెందుల మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ ఐకమత్యంతో ఉండాలి అని రాష్ట్ర నాయకులు కే నరసింహులు, జిల్లా అధ్యక్షులు ఎస్ అల్తాఫ్ లు అన్నారు ఆదివారం వైఎస్ జయమ్మ కాంప్లెక్స్‌లో పులివెందుల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ నూతన కార్యాలయమును రాష్ట్ర నాయకులు కే నరసింహులు, జిల్లా అధ్యక్షులు ఎస్ అల్తాఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం వారితో పాటు ఇతర జిల్లాలోని అసోసియేషన్ సభ్యులు జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ పని ప్రాణాలతో కూడినదని జాగ్రత్తగా పనులు చేపట్టాలన్నారు. నిజాయితీగా పని చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందుతామన్నారు అలాగే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి ఎలక్ట్రిషన్ అసోసియేషన్‌కు తోడ్పడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పులివెందుల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కే ముత్యాలప్ప, అధ్యక్షులు సుభాన్ బాష,ప్రధాన కార్యదర్శి రాము,కోశాధికారి బాబ్జి,అసోసియేషన్ సభ్యులు ఓబులేసు, శివప్ప, వరదరాజ, ఉత్తమారెడ్డి, ఏ రాము ,బాదుల్లా, హరికుమార్, రామకృష్ణ, సునీల్ బాబు ,బాబావల్లి, భాస్కర్ ,హుస్సేన్ బాబా ,ధనుంజయ్ టోపీవల్లి రమేష్ రెడ్డి. ఎస్ బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణను వ్యతిరేకించాలని ప్రతిఒక్కరు కలసి రావాలి

**రాష్ట్ర అధ్యక్షులు అందెల బాలఓబయ్య**



కడప, మేజర్‌న్యూస్ : ఎస్సి వర్గీకరణ వ్యతిరేకించాలని ప్రతి ఒక్కరు కలసి రావాలని అన్ని మండలాలు తిరిగి ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహనా కల్పించి పిలుపు నివ్వడం జరిగిందని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందెల బాల ఓబయ్య ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బహుజన సంక్షేమ సంఘం నేతృత్వంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం రావాలని అంబేద్కర్ ఆశాయాలను అనుసరించాలని అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అన్ని మండలాల్లో పర్యటనలు చేస్తున్నామన్నారు. అన్ని మండలాల్లో అందరితో చర్చించి విగ్రహం ఏర్పాటుకు కమిటీలు వేశా మన్నారు.అందరూ సహకరించి విగ్రహ ఏర్పాట్లకు తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి. విజయ, జిల్లా అధ్యక్షులు ఆది దావీద్, భక్తులు శివ, ధామస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాఠశాలలకు సోమవారం సెలవు

**ఎంఈఓ సుజాత**

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారిని సుజాత ఒక ప్రకటనలోతెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకటించామని.. ఈ ఉత్తర్వులను సంభందిత పాఠశాల యాజమాన్యాలు పాటించాలని పేర్కొన్నారు

# మంత్రి ప్రజా దర్బార్‌కు వినతుల వెల్లువ

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న మంత్రి




రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం తమ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రా లు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబం ధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి తెలియజేశారు. ఆదివారం రాయ చోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న మంత్రికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యల హాజరై గజమాలతో ఘనంగా సన్మా నించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రన్నారు. దీంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగు తుం దన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరు కూడా సమస్యల తో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నా మన్నారు. జిల్లాలోని అధికారులందరూ బాధితుల సమస్యలను సీరియస్ గా తీసుకుని వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామని వారికి భరోసానిచ్చారు.

# విజనరీ పాలనలో అభివృద్ధి దిశగా రాష్ట్రం

## సిద్ధవటం టిడిపి నాయకులు




సిద్ధవటం, మేజర్ న్యూస్ విజి నరీ నాయకుని పాలనలో రాష్ట్రం అభి వృద్ధి దిశగా పయనిస్తుందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్య తలు చేపట్టిన ప్పటి నుండి పెట్టు బడులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టేం దుకు వాళ్ళు కంపెనీలు ఆసక్తి చూపించడం ఆయన పాలనకు నిదర్శనమని సిద్ధ వటం టిడిపి నాయకులు తెలియజేశారు. ఆదివారం సిద్ధవటం మండలం కమ్మ పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ దారపు నేని దశరథ నాయుడు స్వగృహంలో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మొక్కలు నాటా రు. మండలాధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అరు దైన రికార్డు సాధించి హైటెక్ సిటీ రూపి శిల్పిగా చంద్రబాబు పేరు సంపా దించుకున్నాడని,ఐటీ రంగాన్ని సరైన మార్గంలో వినియోగించుకుంటే రాష్ట్రం లో అనేక పెట్టుబడులు వస్తాయని చూపించి, ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసేటట్లు అభివృద్ధి పథంలో నడిపిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని, ఆయన చేసిన అభివృద్ధి ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థా యిగా నిలిచిపోతుందని, ప్రపంచం వన్నె తెచ్చేలా అమరావతి నిర్మాణానికి రూపకర్త మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నా రు. కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీని వాసులు నాయుడు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, నిత్య పూజ స్వామి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు సర్పంచ్ ప్రతినిధులు తుర్ర ప్రతాప్ నాయుడు, మల్లు విజయ భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, టిడిపి యువ నాయకులు కాడే రెడ్డయ్య నాయుడు, హరి, మురళి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొగటవీర క్షత్రియుల అభ్యున్నతికి నిర్విరామ కృషి

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తొగటవీర క్షత్రియుల అభ్యున్నతి శాయ శక్తులా కృషి చేస్తానని కదిరి టిడిపి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణమండపం నందు తొగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో కందికుంట వెంకట ప్రసాదు కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి తొగవీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోడెం వీరాంజనేయ ప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు పురాణం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,మోడెం వెంకటరమణ,ఉప్పు రామచంద్ర, మోడెం సిద్దప్ప, రామిశెట్టి నీలకంఠ, రామిశెట్టి కృష్ణ (కమలామర్రి), బొమ్మిశెట్టి కృష్ణ మూర్తి, భువనేశ్వరి సత్య, ప్రభాకర్, మోడెం నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా తొగటవీర క్షత్రియులు అన్నిరంగాల్లో ముందంజ వేస్తున్నారన్నారు. రాజకీయాల్లో సైతం శాసించే స్థితికి తొగటవీర క్షత్రియులు ఎదగాలన్నారు. అనంతరం శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ తొగట క్షత్రియులకు రాజకీయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేశారన్నారు. కదిరి ఎమ్మెల్యే వెంకటప్రసాద్ తొగట కులస్తుడు కావడం గర్వకారణమన్నారు. ఆయన భవిష్యత్తులో ఉన్నత పదవులు అలం కరించాలని ఆకాంక్షించారు. పురాణం చంద్రశేఖర్ మాట్లా డుతూ తొగటవీర క్షత్రియులు ఎవరైనా రాజకీయంగా పదవులు అలంకరించినప్పుడు గౌరవించు కోవడం మంచి సాంప్రదాయమన్నారు. కార్యక్రమంలో పురాణం వెంకట రత్నం, అనంత (సొసైటీ) రామచంద్ర నాగరాజు, వేమయ్య, ఉప్పు శ్రీని వాసులు, రమేష్, రామలింగయ్య, భోజనపు వెంకటనారాయణ పాల్గొన్నారు.

# ఐటీ రంగంలో మార్పులు తెచ్చిన చంద్రబాబులి : సుగవాసి



రాజంపేట మేజర్ న్యూస్: ఐటీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిల బెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కు తుందని, టిడిపి రాజంపేట అసెం బ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్ర మణ్యం అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మొదట ప్రమాణ స్వీకారం చేసి 29 సంవత్సరాలు దాటిన సందర్భంగా రాజంపేట టిడిపి కార్యాలయంలో ఆదివారం సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్. సుధాకర్, గీతాంజలి రమణ,మీసాల సుబ్బయ్య, సంజీవ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కిలో వెండి వితరణ



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో వెలి సిన గంగమ్మ తల్లికి లక్కిరెడ్డి పల్లి మండలం అప్ప కొండ య్య గారి పల్లికి చెందిన రామ చంద్ర అమ్మ వారికి ఆదివారం కిలో వెండి వితరణ జేశారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్, ఆలయ సిబ్బందికి వెండి హారతి పళ్లెం కుంకుమ భరణి అందజేశారు శ్రావణమాసం లాస్ట్ వారం కావడంతో భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఆలయ కార్యనిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో పూజార్లు ఆదిమూలం రామచంద్ర చెల్లు గంగయ్య శ్రీని వాసులు నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానం రద్దుకు సహకరించండి

## ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఏపీసీపీఎస్ఈఏ సంఘం వినతి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఏపీలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ, సిపిఎస్ ఉద్యోగులపై బనాయించిన అక్రమ కేసులు రద్దుకు సహకరించాలని ఏపీసీపీఎస్ఈఏ సంఘం సభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఆదివా రం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ విధానం అమలు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని, ఇదే విషయమై 2015 నుండి ఉద్యోగులం దరూ ఏపీసీపీఎస్ఈఏ సంఘంగా ఏర్పడి ఈ లోప భూఇష్టమైన సీపీఎస్ విధా నం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు కావాలని పోరాటం చేస్తున్నా మన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సిపిఎస్ సమస్యకు పరిష్కారం చూపిస్తా మని, ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన పథకం తీసుకొస్తామని హామీ ఇచ్చార న్నారు. ఎన్నికల్లో సిపిఎస్ ఉద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ తమకు అండగా నిలిచారని గుర్తుచేశారు. దీనిపై ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పం దిస్తూ ఈ అంశాన్ని సీఎం,డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి సిపిఎస్ విధా నం రద్దుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఆ రికార్డు బాబుకె సొంతం

## చంద్రబాబు రాజకీయ చరిత్రకు 30 సంవత్సరాలు పూర్తి
## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం
## టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి







పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ చరిత్రను సువర్ణ అక్షరాలతో లిఖించవచ్చునని, తెలుగు రాష్ట్రాలలో రికార్డు స్థాయిలో చంద్రబాబు 30 సంవత్సరాల రాజకీయ చరిత్ర పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పులివెందుల జూనియర్ కాలేజ్ సర్కిల్ గాంధీ బొమ్మ వద్ద తుగుట్ల మధుసూదన్ రెడ్డి, తుగుట్ల సిద్ధారెడ్డి తుగుట్ల రామచంద్రారెడ్డి, తోగుట్ల ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో అవిశ్రాంత పోరాటయోధుడు చంద్రబాబు నాయుడు. 1995 సెప్టెంబర్ 1న తొలిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి 30వ ఏటఅడుగుపెడుతున్న సందర్భంగా ఒకటికాదు రెండుకాదు ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి 30 ఏళ్లవుతున్నా ఆలోచనల్లో జోష్ తగ్గలేదు. వినూత్న నిర్ణయాల్లో వేగం మందగించలేదు. పోరాట యోధుడిలా చంద్రబాబు అలు పెరగని రాజకీయ యాత్రను కొనసాగిస్తూనే ఉన్నారు. నాలుగున్నర దశాబ్దాలు దాటిన ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నెన్నో మైలురాళ్లు మరెన్నో ఉత్థాన, పతనాలు! అయినా ఇప్పటికీ అదే తరగని ఉత్సాహం!నాలుగోసారి సీఎంగా పాలనా పగ్గాలు ఎక్కడో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చిన్న గ్రామం నారావారిపల్లెలో సాధారణ రైతు కుటుంబంలో చంద్రబాబు జన్మించారు. అసాధారణ నాయకత్వ లక్షణాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ, కఠోరశ్రమతో రాష్ట్ర, దేశ రాజకీయాల్నే మలుపు తిప్పే స్థాయికి ఎదిగారు. తెలుగు రాష్ట్రాల్లో అత్యధికాలం సీఎంగా పనిచేసిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. ఇప్పటికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్లు ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన ఆయన ఇటీవల ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించి నాలుగోసారి సీఎంగా పాలనా పగ్గాలు చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రవేశపెట్టిన వినూత్న, విప్లవాత్మక విధానాలు, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రాజెక్టులు చరిత్రలో నిలిచిపోతాయి! సమాజ గతిని మార్చేందుకు, లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు, జీవితంపై భరోసానిచ్చేందుకు అవి దోహదం చేశాయి. 1978లో చంద్రగిరి నియోజక వర్గం నుంచి ఆయన తొలి విజయం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తుగుట్ల యువసేన నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రను సాధిద్దాం

## జనసేన కో- ఆర్డినేటర్ నల్లంశెట్టి



జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: మొక్కలను నాటి వాటిని పెంచి క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రను సాధిద్దామని జనసేన జమ్మలమడుగు కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపిడిఓ, అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా వేడుకలు, సామాజిక కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా సిఐ లింగప్ప హాజరైనారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు లక్షలాదిగా మొక్కలు నాటే కార్యక్రమం రాష్ట్ర వ్యా ప్తంగా పవన కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు చేస్తున్నారన్నారు. కోటి మొక్కలు నాటాలనే ఆయన ఆలోచనను ముందుకు తీసుకెల్లడంలో జనసైని కుల మందరం బాగస్వాములం అయ్యామన్నారు. నేటి మొక్కలు రేపటి చెట్లని అవి ప్రకృతిని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తాయన్నారు. వర్షాలు రావడానికి మూలం చెట్లన్నారు. అనంతరం సిఐ లింగప్ప మాట్లా డుతూ మంచి ఉద్దేశంతో చేసే పని భావితరాలవారికి ఉపయోగపడుతుం దన్నారు. ఈ సందర్భంగా జనసైనికులను కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కల్పన, జనసేన సీనియర్ నాయకులు వనం గురుకుమార్, పవన్ కుమార్, మహబూబ్, కాటమరా యుడు, ఉదయ్ కుమార్, వినయ్ కుమార్, హుస్సేన్ వల్లి ,సుధాకర్ ,శుభాష్ , తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి సాహిత్యాన్ని వారసత్వంగా పరిగణించాలి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: మహాకవి పద్మశ్రీ పుట్టపర్తి నారాయణచార్యుల అముద్రిత రచనలను తెలుగుజాతి వారసత్వ సంపదగా భావించి రక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం పుట్టపర్తి నారాయణచార్యుల వర్ధంతిని పురస్కరించుకొని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యాలయంలో పుట్టపర్తి చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు మిగతా కవులతో పోలిస్తే ఎంతో విభిన్నమైన వారని, శిఖర సమానులని కొనియాడారు. పుట్టపర్తి రచనలను విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం ఉందని, ఆయన సాహిత్యాన్ని సమగ్రంగా సేకరించి ప్రచురించి తెలుగు వారందరికీ అందుబాటులో ఉంచాలని కోరారు. ఆయన జయంతి వర్ధంతులను ఘనంగా నిర్వహించడం జిల్లా వాసులకు గర్వకారణంగా భావించాలన్నారు. రాయలసీమ టూరిజం సంస్థ ఫ్యాటన్ పద్మప్రియ చంద్రారెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణాచార్యులు సాహిత్య రంగంలో శిఖర సమానులని మహా పండితుడైన ఆయన 14 భాషల్లో ప్రావీణ్యం గల వారిని చెప్పుకునేందుకు జిల్లా వాసిగా గర్విస్తున్నానని తెలిపారు. సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు మాట్లాడుతూ పుట్టపర్తి వారు తెలుగు నాట మరే కవితోను పోల్చలేని అసమాన కవి అని కొనియాడారు. వైవియు పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, బాల ఎల్లారెడ్డి కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, మధు బాబు, డేవిడ్, గొబ్బూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత కార్యకలాపాలపై ఉక్కుపాదం

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు

కడప క్రైమ్, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగానిషేధిత కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపినట్లు హర్షవర్ధన్ రాజు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో పలు నేరాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, గంజాయి విక్రయాలు, గ్యాంబ్లింగ్, మట్కా నిర్వాహకులపై దాడులు, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యంపై దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత నెల రోజుల్లో జిల్లా పోలీస్ శాఖ పనితీరుపై గణాంకాలను ఆదివారం జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మరదాడులు నిర్వహించి గత నెల రోజుల్లో 2096 మంది పై కేసులు నమోదు చేసారు. బహిరంగ మద్యపానం జరిగే 100 ప్రదేశాలను గుర్తించి మునిసిపల్, పంచాయతీ అధికారుల సమన్వయంతో వాటిని పరిశుభ్రంగా చేసారు. 30 పాఠశాలల ఆవరణలో పిచ్చి మొక్కలను, పొదలను తొలగించి విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఉండేలా పరిసరాలను తీర్చిదిద్దారు. జిల్లాలో గంజాయి విక్రయాలపై దాడులు నిర్వహించి 25.01 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 12 కేసులు నమోదు చేసి 34 మందిని అరెస్టు చేశారు. గ్యాంబ్లింగ్ పై ముమ్మర దాడులు నిర్వహించి 61 కేసుల్లో 354 మంది జూదరులను అరెస్టు చేసి రూ. 9,03,890 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడి పందాలు ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసి రూ. 24,300 నగదు స్వాధీనం చేసుకుని ఒక కేసు నమోదు చేశారు. నిర్వాహకులపై 23 కేసుల్లో 50 మందిని అరెస్టు చేసి రూ.4.94 లక్షల నగదు స్వాధీనం,చేసుకుని 50 మందిని అరెస్టు చేశారు. ఇసుక అక్రమ రవాణా: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న 64 మందిని అరెస్టు, 48 కేసులు నమోదు చేసి 181 టన్నుల ఇసుకను, ఇసుకను తరలిస్తున్న 52 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. భారీగా అక్రమ మద్యం స్వాధీనం: జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై పోలీసులు దాడులు నిర్వహించి 4429.37 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని 30 కేసుల్లో 39 మందిని అరెస్టు చేశారు. ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా 33 కేసుల్లో 130 మందిని బైండ్ ఓవర్ చేసారు. జిల్లాలో 585 మంది రౌడీ షీటర్లకు పోలీస్ అధికారులు సత్ప్రవర్తనతో జీవించాలని హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు పోలీస్ శాఖకు ప్రజలు తమ వంతు సామాజిక బాధ్యతగా సహకరించాలని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఇతర నేరాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100 కు తెలియచేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్.పి .హర్షవర్ధన్ రాజు తెలిపారు.

# ఉపాధ్యాయ పదవి విరమణ



గోపవరం మేజర్‌న్యూస్ : బద్వేలులోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తమ స్వగ్రామమైన శ్రీ బండికట్టు నాగేశ్వర రావుకి జరిగిన ఉపాధ్యాయ పదవి విరమణ కార్యక్రమానికి మునిసిపాలిటీ వైఎస్ఆర్‌పీ పార్టీ ప్రెసిడెంట్ మాజీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ సుందర రామిరెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## ఏవో వెంకటకృష్ణారెడ్డి

ముద్దనూరు మేజర్ న్యూస్: ఈనెల 3 నుంచి ముద్దనూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. వారంలో రెండు రోజులపాటు మంగళవారం, బుధవారం ఈ కార్యక్రమం జరుగుతుంది అన్నారు. తక్కువ ఖర్చుతో రైతులు అధిక దిగుబడులు సాధించేలా వారి తీర్చి దిద్దడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేయ తలపెట్టినట్టు తెలిపారు. ఆ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు . ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగే కార్యక్రమాలకు గ్రామాల ప్రజా ప్రతినిధులు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అలాగే శాస్త్రవేత్తలు పాల్గొని పంట సాగులో రైతులకు తగిన సలహాలు, సూచనలు అందిస్తారని, ఈ కార్యక్రమాన్ని రైతుల విజయవంతం చేయాలని కోరారు.

# ముందస్తు ఏర్పాట్లు పరిశీలించిన తాసిల్దార్ పీర్ ముని



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: మంగంపేట పునరావాస గ్రామాల ప్రజలతో నిర్వహించే గ్రామ సభకు ముందస్తు ఏర్పాట్లను ఓబుల వారి పల్లి తాసిల్దార్ పేరు మున్ని పరిశీ లించారు ఈ సందర్భంగా పీర్ మున్ని మాట్లాడుతూ మంగంపేట గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎంపీటీసీ వార్డు సభ్యులకు గ్రామ పెద్దలకు ఆర్ ఆర్-5 లబ్ధిదారులకు మంగంపేట రెవిన్యూ గ్రామాలైన కాపుపల్లి హరిజన వాడ అరుంధతివాడ ఏపీఎండిసి మంగంపేట వారి అవసరాల నిమిత్తం భూసేకరణ చేయుటకు నిర్ణయించి అన్నమయ్య జిల్లా కలెక్టర్ అవార్డును కూడా మంజూరు చేసి ఉన్నారనీ భూ సేకరణలో భాగంగా నష్ట పోయిన వారికి పునరావాసం కల్పించుటలో భాగంగా ఆర్‌ఆర్-5 నందు లేఅవుట్ వేయడం జరిగిందన్నారు లేఔట్ నందు లబ్ధిదారులకు ఫ్లాట్ల కేటా యింపు కూడా జరిగిందన్నారు. లబ్ధిదారులకు సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా మంత్రివర్యులు చేతులు మీదుగా ఇంటి పట్టాలు పంపిణీ చేస్తారని తెలపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రామ్మోహన్ పంచాయతి సెక్రటరీ భాను ప్రకాష్ వీఆర్వో భాస్కర్ వీఆర్‌ఏలు పాల్గొన్నారు

# మానవతా సేవలు విస్తృత్తం చేయాలి



మదనపల్లె రూరల్ మేజర్ న్యూస్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు మరింత విస్తృతం చేయాలని సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామ చంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీవో హెూం నందు మానవత సంస్థ మదనపల్లె నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా వివిధ సామాజిక సేవా కార్య క్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిరథం, బాడీఫ్రీజర్, పాఠశాల విద్యా ర్థులకు నైతిక విలువలపై శిక్షణ, కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, భవిషత్తు ప్రణాళికలపై అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అందరూ కలిసి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అధ్యక్షులుగా సి.భాస్కర్రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.ప్రసాన్రెడ్డి, కార్యదర్శి పి. రమణప్ప, సహాయ కార్యదర్శి వి. నారదరెడ్డి, కార్యవర్గసభ్యులుగా హరినాథబాబు, శ్రీనివాసులు రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, బోర్డు డైరెక్టర్లుగా డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, బి.నారా యణరెడ్డి, వెంక టేష్, సుధాకర్రెడ్డి, ప్రసాదరావును ఎన్నుకున్నారు. కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

# వైభవంగా కోలాట భజన



పెద్దమండ్యం మేజర్ న్యూస్ మండలంలోని పెద్దమండెం పంచాయతీ బ్రాహ్మణ చెరువు కట్ట కు తూర్పు నందు శనివారం రాత్రి పెద్దమాండ్యం కోలాట భజన బృందంచే వైభవంగాకోలాటం భజన జరిగింది, గత నెల నుంచిగడికోట చెందిన భజన గురువు చిన్న రెడ్డయ్య మండల కేంద్రంలో కోలాట భజన శిక్షణానిర్వహిస్తూ, చివరి రోజు అయిన శనివారం ప్రత్యేక పూజ నిర్వహించి కోలాట భజన ఏర్పాటు చేశారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పెద్దమండ్యం ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మల్లాలమ్మ తల్లి పుట్టిన రోజు వేడుకలు



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని కసి రెడ్డిగారిపల్లి పంచాయతీ సూర్యనారాయణ పురంలో ఆదివారం నూతనంగా నిర్మించిన శ్రీ మల్లాలమ్మ తల్లికి గ్రామ ప్రజలు పుట్టినరోజు వేడు కలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా మేదర్ల కులదేవత శ్రీ మల్లా లమ్మ తల్లికి గ్రామంలోని ప్రతి ఒక్కరు పొంగుబాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ గ్రామంలోని మేదర కులస్తులు అందరూ ఉప వాసాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజ నిర్వహించారు. కార్యక్రమంలో రేఖం నారాయణ. బండారు తిమ్మారెడ్డి, చిట్టి రెడ్డయ్య, ఎస్ కృష్ణయ్య, మావిళ్ళపల్లి శివయ్య. రఘురాం, కడవకూటి సుబ్బరాయుడు, బంకుసుబ్బయ్య, రంగస్వామి, నాగరాజు, ధనుంజయ పాల్గొన్నారు.

# గొప్ప సంస్కరణలు తెచ్చిన సీఎం చంద్రబాబు: మేడా



రాజంపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్నో గొప్ప సంస్క రణలు తెచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి అన్నారు. చంద్ర బాబు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. రాజంపేటలోని తన కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో క్లీన్ అండ్ గ్రీన్, జన్మ భూమి, డ్వాక్రా పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.

# ఘనంగా బాలకృష్ణ స్వర్ణోత్సవ సంబరాల వేడుకలు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్త కోట నగర పంచాయతీ లో నందమూరి బాల కృష్ణ సినీ స్వర్ణోత్సవ సంబరాల వేడుకలను అభిమానులు జరుపుకున్నారు. ఆదివారం స్థానిక జ్యోతి బస్టాండ్‌లో నందమూరి బాలకృష్ణ సినీ ఇండస్ట్రీకి వచ్చి 50 సంవత్సరాలు కావడంతో నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు వెంకీ నాయుడు, సయ్యద్ ఎన్టీఆర్, శిల్ప అంజి, చంద్రబాబు నాయుడు ఇర్ఫాన్, నరసప్ప, వెంకట రమణ, రాజేంద్ర, శంకర, టిడిపి నాయకులు ఎండి మస్తాన్, గట్టు రెడ్డన్న, సిద్ధారెడ్డి, చౌడప్ప పాల్గొన్నారు.

# నేడు దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

– కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె టౌన్ బి.కె.పల్లి వైయస్సార్ కాలనీ సచివాలయం సమీపంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ తెలిపారు.బి.కె.పల్లి,వైయస్సార్ కాలనీలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహం చూట్టూ రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవాకార్య క్రమాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి అభిమానులు,పట్టణ ప్రజలు వర్ధంతి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. సోమవారం 11 ఉదయం గంట లకు విగ్రహం వద్ద నివాళి అర్పించి, అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# టిడిపీ బలోపేతానికి ప్రభాకర్ సేవలు వెలకట్టలేనివి

ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యుడు మంగళ ప్రభాకర్ సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కితాబునిచ్చారు. ఆదివారం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభాకర్ తెలుగుదేశం పార్టీలో వివిధ విభాగాల్లో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారని కొనియాడారు.పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యతనిస్తా మన్నారు.అనంతరం టిడిపి రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డిలు మాట్లాడుతూ నిరంతరం పార్టీ శ్రేయస్సు, కార్యకర్తల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తున్న ప్రభాకర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,పార్టీలో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్, ముసలి కుంట నాగయ్య,నాదెళ్ల శివన్న, షంషీర్, బాబు కత్తి లక్ష్మన్న,బోనాల ఉమేష్,నాగమణి మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శనివారం రాత్రి బంగారు షాపులో వెండి చోరీ



సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లె వరుస దొంగతనాలతో మండలవాసులు బెంబేలెత్తు తున్నారు, మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఆర్‌ఎస్ జూలరీషాపు తాళాలు పగలగొట్టి శనివారం రాత్రి దొంగతనం జరిగినట్లు స్థానికులు సమాచారం తెలపడంతో సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాసులు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు, రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్,ఎస్సై ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్‌ఎస్ జూలరీ షాప్ యజమాని చెప్పిన వివరాల మేరకు 17 కిలోల వెండి,దాని విలువ సుమారు 11లక్షల 90 వేలు ఉంటుం దని ఆర్‌ఎస్ జూలరీ షాప్ యజమాని జగదీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పోలికొండ ఘటనపై ప్రత్యేక బృందం దర్యాప్తు

### అతికారి దినేష్ చొరవతో కదిలిన యంత్రాంగం

### ఘటనపై డిప్యూటీ సిఎం సీరియస్





రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజంపేట-రాయచోటి మధ్య రహదారిలోని పచ్చని చెట్లతో, ప్రకృతి సోయగాలతో నిండుకొని ఉన్న పులికొండ అటవీ ప్రాంతాన్ని ఇసుకాసురులు కొండలు తవ్వి ఇసుకను తోడేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా అటవీ ప్రాంతంలో వైసీపీ నేతలు చేసిన దురాఘతాన్ని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ సమన్వయ కర్త అతికారి దినేష్ ప్రశ్నించి అప్పటి ఆర్డీవోతో పాటు డి ఎఫ్ ఓ వివేక్ లకు ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో ఇటీవల రాజంపేట నియోజకవర్గం లోని వరద ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య డ్యామ్ పరీవాహక ప్రాంతాల సందర్శనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్రుష్టికి తీసుకుపోవడంతో ఈ దుశ్చర్యను సీరియస్ గా తీసుకున్న డిప్యూటీ సి.ఎం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఆదివారం పులికొండ అటవీ ప్రాంతాన్ని పరిశీలనకు పంపారు. డి ఎఫ్ ఓ స్పెషల్ స్క్వాడ్ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం విచారణకు రాగా అతికారి దినేష్ వారికి పలు విషయాలు వివరించారు. పులికొండ అటవీ ప్రాంతంలో ప్రత్యేక బృందం పర్యటించి అక్కడ జరిగిన ఉదంతంమపై దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పచ్చదనంతో నిండిన అటవీ ప్రాంతాన్ని ధనదాహంతో నాశనం చేశారని, ఈ విషయమై డి ఎఫ్ ఓ వివేక్ కు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకపోగా తనపైనే దుర్భాషలాడారని ప్రత్యేక బృందానికి వివరించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అటవీ ప్రాంతంలో కొండలను తవ్వి హుందాగా నదిలో రోడ్డు నిర్మించి దోపిడీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చర్యలు తీసుకోవడం వైసీపీ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన అధికారులకు ఒక హెచ్చరికగా ఉంటుందని తెలియజేశారు. ప్రత్యేక బృందం మరికొన్ని రోజులు లోతైన విచారణ అనంతరం నివేదికను డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ కు సమర్పించనున్నట్లు సమాచారం.

# తిరుగుబాటు మొదలైంది...

### పెద్దిరెడ్డిని నియోజకవర్గంలో తిరగ నివ్వం..

### పెద్ది రెడ్డి...నీరాజకీయం నీకే చూపెడతాం...

కురబలకోట, మేజర్ న్యూస్ పెద్ది రెడ్డి...నీరాజకీయాలు మీకే చూపెడతామని తంబళ్లపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరపల్లి జయచంద్రా రెడ్డి, సమన్వయకర్త మల్లికార్జున్ నాయుడు ధ్వజమెత్తారు. ఆదివారం పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి పర్యటన తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఉన్న విషయం తెలుసుకున్న వారు టీడీపీ నాయకులూ కార్యకర్తలతో పెద్దఎత్తున అంగళ్ళు కూడలికి చేరు కొని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. గత ప్రభుత్వంలో వారు ఏవిధమైన రాజకీయాలు చేశారో వాటిని గుర్తు చేస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలను తిరగనివ్వకుండా పోలీసులను అడ్డు పెట్టుకొని వారి కార్యక్రమాలను చెయ్య నివ్వలేదనీ, తప్పుడు కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురిచేశారన్నారు. అటువంటి వారిని నియోజకవర్గంలో ఎలా తిరగనిస్తామన్నారు. వీరి భూకబ్జాలు,దౌర్జన్యాలు ప్రజలకు గుర్తున్నాయన్నారు. నియోజకవర్గంలోని గుడులు, గోపురాలు అడ్డుపెట్టుకొని తిరగడానికి ప్రయత్నిస్తున్నారని, అలాంటి ఆటలు సాగనివ్వమని అన్నారు. ఈసందర్భంగా పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు అంగళ్ళు కూడలిలోకి చేరుకొని పెద్ది రెడ్డి ద్వారకనాథరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్, మండల కన్వీనర్ వైజీ సురేంద్రయాదవ్, తుమ్మచెట్లపల్లి సూరి, రుద్రా బాలకృష్ణ, ఎల్లారెడ్డి, రాఘవరెడ్డి, సదాశివ, రమణ, గంజి మోహన, విశ్వనాథ రెడ్డి, రంగప్ప, ఓబులేసు, ఆది, సుబ్బన్న, లోకనాథరెడ్డి, శివరామి రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, తరుగు శివారెడ్డి, సురేష్, తంబళ్లపల్లి మండల టీడీపీ కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, మాలమహానాడు రామచంద్ర, అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందులలో రెండవ రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బార్

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భారీగా చేరుకున్న నాయకులు మరియు కార్యకర్తలు...

### వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ రెండో రోజు పులివెందుల పర్యటన

### కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందాం, మళ్ళీ మంచిరోజులు వస్తాయి. ఎవరూ అధైర్యపడొద్దు, రాబోవు కాలం మనదే, ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉంది, భవిష్యత్ మనదే వైయస్ వైయస్ జగన్





పులివెందుల మేజర్న్యూస్: పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ నేతలతో కూడా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దు, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని వివరించారు. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు తనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైయస్ జగన్ భరోసానిచ్చారు. మనం చెప్పిన మంచి పనులన్నీ చేశాం, మనం చేసిన మంచి ప్రతీ కుటుంబంలో ఉంది, అందుకే ప్రజలకు మన పైనే విశ్వాసం ఉందని శ్రీ వైఎస్ జగన్ అన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబ డాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వైఎస్ జగన్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు నాయకులు బలిజ సంఘం నేతలు ఉన్నారు.

# ఎమ్మెల్యే పిటియం పర్యటన సందర్భంగా ఉద్రిక్తత

### తంబళ్ళపల్లిలో టెన్షన్ టెన్షన్ వాతావరణం

### పర్యటనకు అనుమతులు లేవని పోలీసులు అడ్డగింత



తంబళ్లపల్లి ,మేజర్ న్యూస్ తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి పిటియం మండలము పర్యటన సందర్భంగా ఆదివారం తంబళ్లపల్లిలో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొన్నది, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి తంబళ్లపల్లి తన స్వగృహం నుంచి మద్దయ్యగారి పల్లి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధపడ్డాడు, ఎమ్మెల్యేతోబాటు నియోజక వర్గ వైకాపా నాయకులు అయన ఇంటి వద్దకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఆరు మండలాల టీడీపీ నాయకులు అంగళ్ళు వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో సీఐ రాజా రమేష్, కళ వెంకటరమణ, యస్‌బి సీఐ సత్య నారాయణ, యస్ఐ లోకేష్ రెడ్డి, గాయత్రి ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరుకుని శాంతి భద్రతలకు భంగం కలగకుండా పిటియం పర్యటనకు వెళ్లకుండా నివాసంలో అడ్డుకున్నారు, దీంతో కొద్దిసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది, అనంతరం డిఎస్పీ కొండయ్య నాయుడు ఎమ్మెల్యే ఇంటివద్దకు చేరుకొని చర్చించారు, పిటియం పర్యటనకు అనుమతులు లేవని, ఘర్షణ జరిగే అవకాశాలు వున్నాయని పర్యటన వాయిదా వేయాలని సర్ది చెప్పారు, అనంత రం యంయల్ఏ గుర్రంకొండ మీదగా తిరుపతికి వెళ్లిపోయారు.

# చెత్తా చెదరంపై సమరం

### పరిశుభ్రంగా పాఠశాల ఆవరణాలు



రాజుపాళెం,మేజర్న్యూస్: సమాజ సేవలో పోలీస్ శాఖ నడుం బిగించింది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజుపాళెం ఎస్ ఐ కె.వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆవరణంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని గత పది రోజులుగా తొలగిస్తున్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు, పనికిరాని రాళ్లు, బురద కుప్పలు జెసిబి, ట్రాక్టర్ డోజర్ సహాయంతో తొలగించారు. ఆదివారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణని పరిశుభ్రం చేశారు. పాఠశాల ఆవరణ చెత్తా చెదారం పిచ్చి మొక్కలతో నిండి ఉండడం వల్ల ప్రస్తుత సీజన్లో పాములు, దోమ లకు నిలియంగా మారే అవకాశం ఉంది పాఠశాల ఆవరణ పరిశుభ్రం చేయడం వల్ల ఆ ఇబ్బందులు తొలగి పోయాయి విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలను పరిశుభ్రం చేయ డం పట్ల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పోలీస్ శాఖను అభినందిస్తున్నారు.

# ఎమ్మెల్యే చొరవతో మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి నీటిని విడుదల



జమ్మలమడుగు రూరల్,మేజర్ న్యూస్: జమ్మలమడుగు నియో జక వర్గ మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి 500క్యూసెక్కుల నీటిని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అభ్యసన మేరకు కడప కలెక్టర్ లోతేష్ కుమార్ ఆదేశాల మేరకు, కడప ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు పెన్నా నదికి నీటిని విడుదల చేస్తున్నట్లు మైలవరం ఇరిగేషన్ ఎఈ గౌతమ్ రెడ్డి తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి నియోజకవర్గ రైతులకు సాగు నీరుకు ఇబ్బందులు కలగాకుండా నీటిని విడుదల చేయాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలియజేశారు. గండికోట ప్రాజెక్టులో ప్రస్తుతం 20 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఎగువ నుండి ఇన్ఫ్లో పెరిగే కొద్దీ మైలవరం జలాశయం నుండి దిగువకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని ఇరిగేషన్ ఏఈ తెలిపారు. ప్రజలు పెన్నానదిలో దిగవద్దని తెలిపారు.

# రోడ్లమీద వర్షపు నీరు నిలువ

## వెంటనే సైడ్ కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలి: సీఐటీయూ




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: కడప జిల్లా మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామం అయ్యగారి వీధి మలుపు వద్ద. చిన్న పాటి వర్షాలకు రోడ్లమీద నీళ్లు నిలబడి రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు ఎక్కువ కురుస్తున్నందున సమస్య మరింత తీవ్రంగా ఉందని అన్నారు. గతంలో ఉన్న సైడు కాలువలు పూడ్చడంతో వర్షపు నీరు ఎటువైపు పోవడానికి ఆస్కారం లేక స్థానిక ఇండ్లలోకి పోతున్నాయి అన్నారు. చాలా రోజులు రోడ్లమీద వర్షపు నీరు నిలువ ఉండడంతో.వీటి కారణంగా రెక్కాడితే డొక్కాడని. పేద ప్రజలు చిన్నపిల్లలు విష జ్వరాల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారని వారు మండిపడ్డారు. ఈ సమస్య పైన గ్రామ పంచాయతీ సెక్రటరీ గారికి అనేక దపాలు వినతి పత్రాలు ఇచ్చినా కూడా వారు స్పందించకపోవడం దేనికి నిదర్శనమో వారికే తెలియాలని అన్నారు. ప్రజల సమస్యల పట్ల స్పందించని పంచాయతీ సెక్రెటరీని వెంటనే విధులనుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమస్య జిల్లా కలెక్టర్ గారి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుపోవాలన్న ఉద్దేశంతో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి సంబంధిత అధికారులు . స్థానిక ఎమ్మెల్యే గారు ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి వినయ్. పెద్దన్న. చరణ్. భరత్. తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గల్ఫ్ దేశమైన కువైట్ లో జనసేన కువైట్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి ఈ జన్మదిన వేడుకలకు అన్నమయ్య జిల్లా ఎన్నారై జనసేన నాయకులు మురళి రాయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు పవన్ కళ్యాణ్ ఎంతో ఉన్నతమైన సంతోషకరమైన జీవితాన్ని వదులుకొని ప్రజాసేవ కోసం తను పడుతున్న కష్టాన్ని చూసి నిజంగా చాలా గర్వంగా ఉందని ఎప్పుడూ కూడా ప్రజల కోసం సమాజానికి ఏదో చేయాలని సంకల్పం ఆయన అణువణువునా ఉందని అలాంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్లో ఉప ముఖ్య మంత్రిగా ఉండడం గర్వంగా ఉందని మురళి రాయల్ ఒక ప్రకటన విడుదల చేశారు అధికారం లో లేనప్పుడు అనునిత్యం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం తన సొంత నిధులను కోట్ల రూపాయలకు ఖర్చుపెట్టిన వ్యక్తి అధికారంలో ఉంటే ప్రతి పైసా కచ్చితంగా పేదవాడికి చెందాలని సంకల్పంతో పని చేస్తాడని కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనుభవజ్ఞుడైన ముఖ్య మంత్రితో పాటు పేదవాడికి మంచి జరగాలని దృఢ సంకల్పం గల ఉపముఖ్య మంత్రి ఉండడం కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కలిగి ఉండడంతో ఖచ్చితంగా ఈ ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన ప్రకృతి సాధిస్తుందని ఆయన అన్నారు మురళి రాయల్ కువైట్ దేశములోని తెలుగు ప్రజల కష్టాలను చూసి చలించి పోయి ఎందరికో సహాయం చేసి కువైట్ దేశంలోని జీవనో పాధి కోసం వెళ్లిన తెలుగు ప్రజల ఆత్మబంధువు అయినాడు ఈ కార్యక్రమం లో భారీ స్థాయిలో జనసేన కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మొబైల్ షాప్‌లో చోరీ



గోపవరం మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు సిఎస్ఐ కాంప్లెక్స్ లోని మొబైల్ షాప్‌లో వెనుక వైపు ఉన్నటు వంటి కిటికీ వుచలు తొలగించి షాప్ లోని ప్రవేశించి షాపులో ఉన్నటువంటి సెల్ ఫోన్ లను చార్జర్లను దొంగలించారు వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది చోరీ జరిగిన ప్రాంతాన్ని బద్వేల్ అర్బన్ సీఐ రాజ గోపాల్, ఎస్ఐ రవి కుమార్‌లు పరిశీలించారు.

# ఈ పచ్చటి ఆకు మన ఆరోగ్యానికి శ్రీరామ రక్ష..!



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : తిప్పతీగ వాత, పిత్త, కఫాతో బాధపడుతున్న వారికి ఎంతగానో ఉపయోగపడే ఆయుర్వేద దివ్యౌషధంగా చెబుతున్నారు నిపుణులు. శరీరం నుండి విషవ్యర్థాలను, హానికరమైన పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. అంతేకాదు..జ్వరం, మధుమేహం, కామెర్లు, కీళ్లనొప్పులు, మలబద్ధకం, ఆమ్లత్వం, అజీర్ణం, మూత్ర సమస్యల నుండి ఉపశమనానికి తిప్పతీగ ఉపయోగించబడుతుంది. తిప్పతీగ ఇన్సులిన్ ఉత్పత్తి, సున్నితత్వాన్ని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది డయాబెటిస్ నిర్వహణకు మంచి నివారణగా చేస్తుంది. దీనిలోని గ్లూకోరోసైడ్, కొలెస్ట్రాల్‌ను నిరోధించడం ద్వారా లిపిడ్ జీవక్రియను మాడ్యులేట్ చేస్తుంది. తిప్పతీగలో ఉండే మరిన్ని లక్షణాలు గుండెను రక్షిస్తుంది. తిప్పతీగ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. తిప్పతీగలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా, ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది మెదడు కణజాలంలోని యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్ వ్యవస్థను మాడ్యులేట్ చేస్తుంది. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. శ్వాసకోశ అనారోగ్యాన్ని నివారిస్తుంది. ఉబ్బసం, దగ్గు, జలుబు, టాన్సిల్స్, శ్వాసకోశ సమస్యల నుంచి కాపాడుతుంది. తిప్పతీగ బోలు ఎముకల పెరుగుదలను ప్రేరేపిస్తుంది. అలాగే కణాలను ఆస్టియోబ్లాస్టిక్ వంశంగా విభేదిస్తుంది, ఎముక మాతృక ఖనిజీకరణను కూడా మెరుగుపరుస్తుంది. ఫలితంగా ఎముకల వ్యాధులను నివారిస్తుంది. దీని ద్వారా కీళ్లనొప్పులు, కీళ్లలో మంట తగ్గుతాయి. కాలేయాలన్ని రక్షిస్తుంది. తిప్పతీగ మంచి యాంటీ ఏజింగ్ హెర్బ్. దీంట్లో సమృద్ధిగా లభించే ఫ్లేవనాయిడ్లు కణాల నష్టానికి వ్యతిరేకంగా పోరాడుతాయి. కొత్త కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. అలాగే తిప్పతీగ చర్మానికి చక్కటి పోషణను అందిస్తుంది. ముఖంపై కనిపించే వృద్ధాప్యం ఛాయల సంకేతాలను తగ్గించి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది.

## నేడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

### జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని పోరుమామిళ్ల మండల జనసేన పార్టీ ఇన్చార్జి శీలంశెట్టి లక్ష్మయ్య, నగిరి రమణయ్య, రామాయణపు రామ్మోహన్ పిలుపునిచ్చారు. సెప్టెంబరు 2 తేదీ జనసేన నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పోరుమామిళ్లలోని జనసేన పార్టీ కార్యాలయం నందు ఉదయం తొమ్మిది గంటలకు కేక్ కటింగ్ తరువాత రక్త దానం కార్యక్రమము ఉంటుందని అనంతరం అన్నదాన కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుందని లక్ష్మయ్య పేర్కొన్నారు. శ్రీరామచంద్రా రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఆహ్వానితులుగా భావించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని లక్ష్మయ్య తెలిపారు.

# జమ్మలమడుగు ప్రజలకు కొత్త రుచి అందిస్తున్న అలంకార్ కేఫ్




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డు బస్ స్టాప్ దగ్గర అలంకార్ టీ కేఫ్ కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందని కేఫ్ ప్రొప్రైటర్ జయ వర్ధన్ రెడ్డి పత్రికాముకంగా తెలియజేశారు. అనంతరం జమ్మలమడుగు ప్రజలకు కొత్త రుచులను అందించడానికి కేఫ్ ప్రారంభించామని, అలంకార్ కేఫ్ నందు ఈవినింగ్ స్నాక్స్ చికెన్ డ్రై ఐటమ్స్, ఫింగర్ చిప్స్, పొటాటో వెరైటీస్ అలాగే ప్రజల అభిరుచి మేరకు వివిధ రకాల టీ, కాఫీలను , అందిస్తున్నట్లు తెలియజేశారు. అలంకార్ కేఫ్ నందు గ్రీన్ టీ, లెమన్ టీ , డిఫరెంట్ వెరైటీస్ సోడా కూల్ డ్రింక్స్ అందించబడునని ప్రొప్రైటర్ జయవర్ధన్ రెడ్డి తెలియజేశారు. ప్రజలు అలంకార్ కేఫ్ ను విచ్చేసి రుచిని ఆస్వాదించాలని కోరారు.

# మద్యం మత్తులో యువత చిత్తు



తొండూరు, మేజర్‌న్యూస్ : ఒక దేశ భవిష్యత్ బాగుండాలంటే ఆ దేశంలో యువత జనాభా ఎక్కువగా ఉండడంతో పాటు వారు ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో యువత మద్యం మత్తులో చిత్తు అవుతోంది. మద్యంతో పాటు ధూమపానం సేవించడం వంటి ఇతర వ్యసనాల ఊబిలో కూరుకుపోయింది. తాజాగా 15-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతపై చెడు మద్యం,దూమపానం తదితర వ్యసనాల బానిసలవుతున్నారు. 15-19 మధ్య వయస్సు ఉన్న యువత ప్రతి నలుగురిలో ఒకరు మద్యం,ఆల్కాహాల్ సేవిస్తున్నారు. ఇక యువత లో ఎక్కువ మంది ఆత్మహత్యలు,రోడ్డు ప్రమాదాలు చనిపోతున్నారు.

# అంజన్నకు ప్రత్యేక పూజలు



తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామికి శ్రావణ మాసం చివరి రోజు అయినందున గ్రామం నందు ప్రజలు స్వామివారికి విశేషా లంకరణ చేసి పూజా కార్యక్ర మాలు చేయడం జరిగింది గ్రామంలోని ఆంజనేయునికి వంద సంవత్సరాల పైగా ఉన్నటువంటి విగ్రహం అని ఎంతో ప్రాచుర్యం చెందినదిగా గ్రామ పెద్దలు ఆలయ పూజారి తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి కాయ కర్పూరం స్వామివారికి సమర్పించి అన్నదానం నిర్వహించారు. ఈ దేవాలయం ప్రాచీన కాలం నుంచి సంప్రదాయం అని ఈ ప్రతి సంవత్సరం కూడా కొనసాగిస్తున్నామని గ్రామ పెద్దలు చెబుతున్నారు. అరుణ్ కుమార్ రెడ్డి తండ్రి గంగిరెడ్డి వారు ఆంజనేయ స్వామి వారికి శఠగోపం విరాళంగా అందించారు.

# ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం తాము అధికారం లేకొస్తే వంద రోజులలో ధరలు తగ్గిస్తామని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### పెట్రోల్.డీజిల్ ధరల తగ్గించి. పేదలపై పడుతున్న భారాన్ని నియంత్రించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి - నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి. సిపిఐ పట్టణ కార్యదర్శి పి.బాలు డిమాండ్.

బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్: సి.పి.ఐ. దేశవ్యాప్త ఆందోళన భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పి.బాలు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు. ఏం తినేట్టు లేదు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచింది. పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోంది. అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో సరిపెట్టేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కేవలం కార్పొరేట్ గుత్త పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తోందే తప్ప ప్రజా జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏమాత్రం ప్రయత్నించడం లేదు. ఒకవైపు కొత్త రేషన్కార్డుల మంజూరుకు జనాభా లెక్కలతో ముడి పెడుతూ, మరోపక్క కార్డుదారులు మరోసారి ఆధారాలు చూపి రేషన్ కార్డులు పునరుద్ధరించుకోవాలనే నిబంధనలు పెడుతూ రేషన్కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలున్నాయి. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్కార్డులు మంజూరు చేయాలనే సుప్రీం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. పేదరిక నిర్మూలనతోపాటు ప్రజలకు పౌష్టిక ఆహారం అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చూస్తున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 8-9 మధ్య వుంటే నేడు 3-4 మధ్యకు పడిపోయింది. 2011 జనాభా ప్రాతిపదికన ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు 80.48 కోట్ల రేషన్కార్డులుండగా, మన రాష్ట్రంలో అంత్యోదయ కార్డులతో కలిపి 89.25 లక్షల రేషన్కార్డులున్నాయి. 2024 నాటికి దేశంలో రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నవారు 13 కోట్లకుపైగా వున్నారు. దీనినిబట్టి దేశంలో దాదాపు 95 కోట్లమంది దారిద్ర్యరేఖకు దిగువన వున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనికితోడు ప్రపంచ ఆహార సూచికలో భారతదేశం



129 స్థానంలో వుండడం ప్రమాద ఘంటికలు మ్రోగిస్తోంది. తాము కేంద్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో ధరల భారాలు తగ్గిస్తామంటూ 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్లు దాటినప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఆహార భద్రతా చట్టం పకడ్బందీ అమలు, ధరల స్థిరీకరణ నిధి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర వంటి హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. పైగా 2014 నాటినుండి ఇప్పటివరకు అన్ని వస్తువుల ధరలు దాదాపు 200 శాతానికిపైగా పెరిగాయి. వంటగ్యాస్ ధర రు. 400/- నుండి రు. 950/-లకుబీ బియ్యం కిలో రూ. 20/-లు నుండి రూ.70/-లకుబీ కందిపప్పు కిలో రూ.65/- నుండి రూ. 210/- లకుబీ వేరుశనగనూనె రూ.60/- నుండి రూ.220/-లకుబీ పెట్రోల్ లీటరు రూ. 60/- నుండి రూ. 110/-లకుబీ డీజిల్ లీటర్ రూ.50/- నుండి రూ.98/-లకు చేరాయి. టమాటా, ఉల్లిపాయలు, మిర్చి, కూరగాయల ధరలు కిలో రూ. 100/-లు దాటేస్తున్నాయి. జన జీవనాన్ని అస్తవ్యస్థం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు రమణయ్య.రవీంద్ర. రవణ. ఏరియా కార్యవర్గ సభ్యురాలు విజయమ్మ. మహిళా సంఘం నాయకులు సలోమి. కుమారి.ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఇ.నాగేష్. కార్యకర్తలు రవి. నరసయ్య. నవీన్.మల్లేష్. మోహన్ రెడ్డి. రామసుబ్బారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు ప్రభువుకు మొదటి గురువు మరియాతల్లి

### డాన్ బోస్కో గురువులు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: క్రీస్తు ప్రభువుకు విద్యాబుద్ధులు చెప్పి క్రమశిక్షణ, వినయ విధేయతలు నేర్పిన మొదటి గురువు మరియమాత అని కడప డాన్ బోస్కో గురువులు ఫాదర్ అశోక్, పాపయ్య లు తెలిపారు ఆరోగ్యమాత ఉత్సవాలు నాలుగోవ రోజు ఆదివారం డాన్ బోస్కో గురువులు ఫాదర్ పాపయ్య దివ్యబలి పూజను సమర్పించారు ఫాదర్ అశోక్ మరియ తల్లి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా విశ్వాసుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ,క్రీస్తు ప్రభువు దేవుని అనుగ్రహం వలన మానవ రూపంలో జన్మించిన బాల యేసుకు మొదటి గురువుగా మరియ తల్లి అనేక విషయాలను నేర్పించినదని, నేర్చుకున్న ప్రతి విషయాన్ని పాటించారని,12 ఏళ్ల ప్రాయంలోని వేద పండితులతో అనేక విషయాలను బోధించి విశదీకరించారని చెప్పారు కుటుంబానికి ఆదరణగా ఉంటూ తండ్రి జోజప్ప చేస్తున్న వడ్రంగి పనిలో క్రీస్తు ప్రభువు సహాయ సహకారాలు అందించటానికి మరియాతల్లి మూలమని చెప్పారు ఈ కార్యక్ర మంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండి ప్రసాదరావు, బిషప్ సెక్రటరీ ఫా, లూర్దురాజు, ఫా బాలశౌరిఫా విజయరావు, సహాయ డైరెక్టర్ పిల్లి మహేష్, ఫా, జార్జి, ఫా లూర్దుఆరోగ్యమత మదర్ జనరల్ సుపీరియర్ మదర్ సెల్వి రాయపన్, వారి బృందం, ఆరోగ్యమాత, జే యం జె, క్రీస్తు జ్యోతి సిస్టర్స్ చర్చి పెద్దలు, సుందరమ్మ, సుశీలమ్మ, శ్యామ లమ్మ, స్వరూప రాణి, సౌజన్య , జయమ్మ, యూత్ కమిటీ సభ్యులు, విన్సెంట్ ది పాల్, మరియదళం, మౌలిక సంఘం, శాంతి సేవా సొసైటీ సభ్యులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఘటనలపై సమగ్రమైన విచారణ చేయాలి: డివైఎఫ్‌వై




జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: గుడ్ల వల్లేరు ఘటనలపై సమగ్రమైన విచారణ చేయాలని రేప్ కేసు నుండి సజ్జన్ జిందాల్ నీ రక్షించడానికి ముంబై నటి జత్వానీ ఆమె కుటుంబాన్ని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించిన ఐపీఎస్ లను సస్పెండ్ చేయాలని ఈ నిర్బంధంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డి వై ఎఫ్ వై పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య తులసిశ్వర్ లో డిమాండ్ చేశారు. జమ్మలమడుగుల స్థానిక ఎన్జీవో కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల హెడేన్ కెమెరాల ఘటనపై నిష్పక్షపాత విచారణ చేసి ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే అక్క చెల్లెమ్మలకు ఫోన్ చేసిన ఐదు నిమిషాలకే రెస్పాండ్ అయి అత్యాచార ఘటనల్లో లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులపైన చర్యలు తీసుకుంటామని అందుకోసమే దిశ చట్టం చేశామని గొప్పలు చెప్పిన జగన్ ప్రభుత్వం ఒక అత్యాచార ఘటనలో బడా పారిశ్రామిక వేత్త సజ్జన్ జిందాల్ ముంబై నటి జత్వానీ పై అత్యాచారము చేస్తే రేప్ కేసును ఉపసంహరించుకోవడానికి నటి జత్వానిపై నిర్బంధాన్ని ప్రయోగించి దుర్మార్గంగా వ్యవహరించారని తెలిపారు. ఆమె ముంబై పోలీసులకు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోకపోతే కోర్టుకు వెళ్లి రేప్ కేస్ రిజిస్టర్ చేయించిందని తెలిపారు. సజ్జన్ జిందాల్ ను కాపాడడానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వారి కృష్ణా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆమెపైన అక్రమంగా ఫోర్జరీ కేసు నమోదు చేసి కేసు పెట్టిన వెంటనే ఆగమేఘాల మీద ముంబై కి ఫ్లైట్లో వెళ్లి ఆమెను ఆమె తల్లిదండ్రులను అరెస్టు చేసి, ఆమెకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డివైసెస్ అన్నింటిని సీజ్ చేసి, ఆమె బ్యాంక్ అకౌంట్లు అన్నింటిని ఫ్రీజ్ చేసి భారీగా నిర్బంధం చేసి ఆమె చేత హత్యాచార కేసును ఉపసంహరించుకోమని భారీగా ఒత్తిడి చేశారు. ఆమె ఒప్పుకోకపోవడంతో సబ్ జైలుకు పంపించి ఆమె న్యాయం పొందడానికి కానీ, ఆమెకు తెలిసినవారికి సమాచారం ఇవ్వడానికి కానీ అవకాశం ఇవ్వకుండా జైల్లో నిర్బంధించి సజ్జన్ జిందాల్ పై పెట్టిన రేప్ కేసును ఉపసంహరించుకునే వరకు ఆమెకు ఎలాంటి అవకాశాలు కల్పించకుండా నిర్బంధించడంతో దిక్కుతోచని పరిస్థితిలో వైట్ పేపర్ ల పైన సంతకాలు చేస్తే విడుదల చేయిస్తాం అని పోలీస్ అధికారులు చెప్పడంతో బైలిప్పించి విడుదల చేశారు. ఈ తీవ్రమైన నేరాన్ని బయట పెట్టడం ద్వారా ఆమె ఆమె తల్లిదండ్రులు ప్రాణహాని ఉందని భయంతో ఇంతవరకు బయట పెట్టలేదు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లేదు అని ఆమెపై పెట్టిన నిర్బంధాన్ని బయట పెట్టిందని తెలిపారు. ఎవరైతే ముంబై నటి జత్వానిని అక్రమంగా నిర్బంధించరో ఆ ఐపీఎస్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనలో ఇన్వాల్వ్ అయినా ఇతర అధికారులను రాజకీయ నాయకులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి మహిళలకు చెప్పే మాటలు చేసే పనులు ఈ ఘటనతో బహిర్గతం అయ్యాయని ఆరోపించారు.సమావేశంలో పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు సంఘటనపై పూర్తిస్థాయి సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

### విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) జిల్లా కార్యవర్గం డిమాండ్




రాజంపేట మేజర్ న్యూస్ కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హీడెన్ కెమెరాలపై విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డిఎస్‌యు) జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు రాజంపేట పట్టణం లోని మానూరులో ఆదివారం నిరసన తెలిపారు. అయన మాట్లాడుతూ కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాలు ఏర్పాటు తీవ్ర ఆందోళన గురి చేసిందని, దేశంలో విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కరువవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీడియోలు రికార్డు చేయబడ్డాయని అనుమానాల కూడా ఆ కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు లేవనెత్తారని వీటి పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీలును, స్త్రీలను వ్యాపార వస్తువుగా మార్చుతున్న విష సంస్కృతికి మూలాలైనా ఆశ్లీల చిత్రాలు, సాహిత్యం, సినిమాలు,డ్రగ్స్ వంటి వాటిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డిఎస్‌యు) జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తుంది అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీనాధ్, నంద కుమార్ కమిటీ సభ్యులు పృథ్వి, చందు, సోమశేఖర్ రాజు, లోకేష్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.